Ads by YTAdRemoval. More Info | Hide These Ads



Like 7 Tweet 0




కలుగులోంచి బయటకి వచ్చిన చిట్టెలుక చుట్టూ చూసింది.
దూరంగా పిల్లికూన కనబడింది.
ఒక్క క్షణం దాని ఒళ్ళు జలదరించింది.
దూరంగా ఉన్న పూలమొక్కల దగ్గరకి వెళ్ళి సరాసరి పిల్లికూన దగ్గరకి వచ్చింది. చేతులు వెనకగా పెట్టుకుని నుంచున్న చిట్టెలుకను చూసి "రా.. రా.. మా పిల్లులని చూస్తేనే ఆమడదూరం పరిగెడతారు మీరు అలాంటిది నువ్వు సరాసరి నా దగ్గరకి వచ్చి నుంచుంటావా? నీకెంత ధైర్యం? నేనింకా చిన్నదాన్ని నన్నేం తినలేననుకుంటున్నావేమో! మా అమ్మా, నాన్న మిమ్మల్ని ఆహారంగా ఎలా పట్టుకుని తినాలో నేర్పారు. అందుచేత నీ పనైపోయింది. నిన్నటిదాకా పాలు తాగిన నేను మొట్టమొదటి సారి మాంసం తినబోతున్నాను.

ఆహా! అదృష్టం అంటే ఇదే కదా" అంది. "నువ్వు చెప్పింది నిజమే మార్చాలమ్మా.. మిమ్మల్ని చూస్తే మేమెలా పరిగెడతామో.. కుక్కల్ని చూస్తే మీరు అంతేగా! అది మీ గొప్పతనం కాదు. జాతివైరాలు ప్రకృతి ప్రేరేపితాలు. మనం వాటిని రూపు మాపి సఖ్యతగా ఉండాలి. అదే విచక్షణ అంటే! నువ్వు నేను పసివాళ్ళమే! అందుకే కనీసం మనమన్నా మన జాతుల్లో మార్పు తేవాలి. ఒకర్నొకరం చంపుకుని మహా అయితే ఒకరోజు కడుపు నింపుకుంటాం. అదే బ్రతికుంటే ఎన్నో ఆలోచించవచ్చు. ఈ అడవిని నందనవనంగా మార్చవచ్చు. నేను నీకు ప్రేమగా పువ్వు తెసుకొచ్చాను. నీకిష్టమైతే అది అందుకుని స్నేహహస్తం చాపు" అంది. పిల్లికూనకి చిట్టెలుక మాటలు నిజమే అనిపించాయి. తమని చూసి ఎలుకలు ఎలా పరిగెడతాయో.. తాము కుక్కల్ని చూసి అలాగే పరిగెడతామని దానికర్థమైంది. అది చిట్టెలుక దగ్గరగా వచ్చి సంతోషంగా పువ్వు తీసుకుంది." రేపు మనిద్దరం ఇలాగే కుక్క పిల్లని కూడా మీ విషయంలో జాతివైరం మానుకోమని చెబుదాము. అంతేకాదు పావుకి, ముంగిసకి.... గద్దకి పాముకి... ఇలాగే పువ్వులిచ్చి వాటి మధ్య సఖ్యత కలిగేలా చేద్దాం. అప్పుడే మనం నిజంగా.. ఎటువంటి భయాలు లేకుండా ఈ అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తామిట్టు! ఏమంటావు?" అంది. "నేనేమంటాను? ఇన్నాళ్ళకి మనకి మంచిరోజులొచ్చాయని అంటాను" అంది. అప్పటి దాకా తమ చిట్టెలుక ఏమవుతుందో అని బిక్కుబిక్కుమంటూ చూస్తున్న దానికన్న ఎలుకలు జరిగింది చూసి ఆనందించాయి. ఆనంద బాష్పాలు కార్చాయి. ఆ తర్వాత ఆ అడవిలో సాటి జంతువులను వేటాడి ఏ జంతువూ తినలేదు. ఐకమత్యంగా కలిసి మెలిసి వుంటున్నాయి.

నీతి: ప్రయత్నం చేస్తేనే మార్పు సాధ్యమవుతుంది.




Add a comment...


Also post on Facebook    Posting as Subbarayudu Prathapa Venkata (Not you?) Comment




**Arjun Seo** · Sr. Search Engine Optimizer at Social Media India Limited
Very Interesting story
Reply · Like · Unfollow Post · 4 hours ago




**Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Hyderabad, Andhra Pradesh
కృతజ్ఞతలండీ!
Reply · Like · 20 minutes ago




**Ganesh Kumar Marella** · Top Commenter · Sri Vignana Jyothi School
Very Niice story :)
Reply · Like · Unfollow Post · 5 hours ago



**Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Hyderabad, Andhra Pradesh
మీ ప్రోత్సాహానికి ధన్యవాదాలండీ!
Reply · Like · 19 minutes ago



**Harsha Kary** · Top Commenter · BVC Engineering College
nyc story
Reply · Like · Unfollow Post · 5 hours ago



**Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Hyderabad, Andhra Pradesh
ధన్యవాదాలండీ!
Reply · Like · 19 minutes ago

Facebook social plugin

## మరిన్ని కథలు

- స్టాలిన్ - మల్లాది వెంకటకృష్ణమూర్తి
- సారీ అమ్మా - భారతీ నటరాజన్
- బస్సులో పెళ్ళిచూపులు - లక్ష్మీసుజాత

Ads by OnlineBrowserAdvertising
Ad Options

©All rights reserved to gotelugu

Ads by OnlineBrowserAdvertising

Ad Options